కథానిక

# మహర్షి-మనిషి

ఉన్నట్టుండి అసహనంగా కదుల్తూ మూలుగుతున్న కొడుకుని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది పద్మావతమ్మకి. కాలికి అనేక పొరలు చుట్టి కట్టిన కట్టులోంచి రక్తం కొద్ది కొద్దిగా వూరుతూనే వుంది. ప్రక్కనున్న సీతాపతిరావు వైపు తిరిగి, పూడుకుపోతున్న గొంతుతో "అన్నయ్యగారూ" అంది బేలగా.

"మరేం ఫర్వాలేదండీ-అంతా నయమైపోతుంది" అన్నాడాయన యింకేమనడానికీ తోచక

"ఆయనింకా రాలేదు" అంది పద్మావతమ్మ, అధైర్యంగా

"వస్తారమ్మా. రెండుసార్లు ఫోను చేశాను. ఆఫీసులో లేరు. ఏదో పని మీద బయటకు వెళ్లారట. విషయం చెప్పి ఆయన గారానే పంపించమన్నాను"

పద్మావతమ్మకి ధైర్యం చిక్కలేదు. సెడెటివ్స్ మీద మత్తుగా పడుండి, మధ్య మధ్య మూలుగుతున్న కొడుకుని, - ఎర్ర కలువల్లాంటి కళ్ళతో చూస్తూ దుఃఖాన్ని ఆపుకోవడానికి విఫలయత్నం చేస్తోంది. కొడుకు డ్రైవ్ చేస్తుంటే తను ప్రక్కన కూర్చుని వెళ్తుండగా అరగంట క్రితం జరిగిన యాక్సిడెంట్ పదే పదే కళ్ళ ముందు మెదుల్తోంది గాని- జరిగింది కలా నిజమా-కల అయితే ఎంత బాగుండునో అనిపిస్తోంది మనసుకి.

-తలుపు తెరుచుకుంది.

### తులసి బాలకృష్ణ

నర్సు-

"అరగంటలో ఆపరేషన్ చేయాలంటున్నారు డాక్టరు గారు- బి పాజిటివ్ రక్తం తెప్పించండి-ఇదుగో చీటీ-అర్జెంటు"- వెళ్లిపోయింది.

పద్మావతమ్మ అశక్తురాలిలా చూసింది సీతాపతిరావు వైపు

"మీరేం కంగారు పడకండి-మేం చూసుకుంటాం-" అంటూ చీటీ అందుకుని "రా అమ్మాయి" అంటూ కుర్చీలో వెనక్కి వాలిపోయి వెక్కుతూ వున్న కూతురి చేయి పట్టుకుని, బయటకు నడిచాడు ఆయన.

రిసెప్షన్ కౌంటరు దగ్గరకు నడిచారిద్దరూ.

"పావుగంట క్రితం ఎమ్మెల్యే గారిని ఎవరో మర్డర్ చేసార్ట. ఊళ్ళో అంతా గొడవలుగా వుంది. బజార్లన్నీ మూసుకున్నారు. ఓల్డ్‌సిటీలో ఒక్క చోట రక్తం దొరుకుతుంది గాని, ఇప్పుడక్కడకు వెళ్లడం రిస్కుతో కూడుకున్న పని. అందుకనే మా మనిషిని పంపించే వీలులేక మీకు చెప్తాం. ఎలాగయినా మీరు ఏర్పాటు చేయండి మరి-ఇదుగో అడ్రస్సు-అర్జంటు అంటున్నారు డాక్టర్‌గారు"

అన్నాడు కౌంటర్ మనిషి.

సీతాపతిరావు బొమ్మయిపోయాడు. కూతురు ఆయన చేతిని పట్టుకుని, ప్రక్కకు లాక్కెళ్లి అంది "మరేం ఫర్వాలేదు నాన్నా-నా బ్లడ్ గ్రూపు అదే -నేనిస్తాను"

గబుక్కున ఆమె నోరు నొక్కి అన్నాడాయన "హుష్-ఏం మాట్లాడకు"

"అదేవిటి నాన్నా-కాబోయే భర్తకు రక్తదానం చేయడం..."

"హుష్షా-ఏం మాట్లాడొద్దన్నానా! కాబోయే భర్తని ఇప్పుడెవ్వరి దగ్గరా అనకు. కాలు పూర్తిగా బాగుపడనీ చూద్దాం"

తెల్లబోయింది ఆమె.

"అదంతే"

"సరే నాన్నా"

రూములోకి వచ్చారిద్దరూ

ఆశగా చూసింది పద్మావతమ్మ

"ప్రయత్నిస్తున్నామమ్మా-కంగారు పడకండి. ఎమ్మెల్యేని మర్డర్ చేసార్ట-దాంతో బజార్లన్నీ మూసుకున్నార్ట- ఊ.. పోనీ మేం యిద్దామంటే మా గ్రూపులు వేరు..."

బేలయిపోయింది పద్మావతమ్మ-దుఃఖం అదుపు తప్పిపోయింది-"దేవుడా-ఏం దారి? రోగిష్టిముండని- నా రక్తం పనికిరాదు. ఆయన కూడా లేరు" స్పృహ తప్పే పరిస్థితిలోకి జారిపోతోంది ఆవిడ.

-తలుపు నెమ్మదిగా తెరచుకుంది.

ముగ్గురూ అటు చూసారు-ఒక అపరిచిత వ్యక్తి. తెల్లని, సన్నని పొట్టి విగ్రహం. మున్నగా ప్రక్కలకు దువ్విన జుట్టు, సోడా బుడ్డి కళ్లద్దాలు, భుజానికి వ్రేళ్లాడుతున్న సంచీ, ముతక నేత బట్టలు, హవాయి చెప్పలూ...

"నా పేరు కిరీటి-ఆ అబ్బాయికి బి పాజిటివ్ రక్తం అర్జంటుగా కావాలని తెలిసింది. నాది ఆ గ్రూపే-నేను ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను"

పద్మావతమ్మకి ఆనందంతో గుండె పొంగింది. గభాలున లేచి వెళ్లి అతన్ని కౌగలించుకుంది ఆవిడ. కన్నీటితో అతని గుండెల్ని తడిపేస్తూ, "నాయిన్నాయినా-దేవుల్లా వచ్చావు. నీ అమ్మకడుపు చల్లగా-చచ్చి నీ కడుపున పుడతాను" అంటూ చేతులు జోడించేసింది.

◐ ◐ ◐

పరుగులాంటి నడకతో ఆపరేషన్ థియేటర్‌ని చేరుకున్న భీమశంకరం-రివ్వున వచ్చి గుండెల్ని చుట్టేసుకున్న భార్యతో, ఆందోళనగా "ఎలా వున్నాడు బాబూ?" అన్నాడు.


"ఆపరేషన్ చేస్తున్నారు బావగారూ–మరేం ఫర్వా లేదని లోపల్నుంచి కబురొచ్చింది" అన్నాడు సీతా పతిరావు ధైర్యాన్ని కలిగిస్తూ

హాయిగా నిట్టూర్చాడు భీమశంకరం.

భర్త చేయి పట్టుకుని, గబ గబా రూములోకి తీసుకొచ్చి అక్కడ బల్ల మీద పడుకుని వున్న కిరీటిని చూపిస్తూ "బి పాజిటివ్ రక్తం కావా లన్నారు. దొరికే మార్గం లేకపోయింది. ఇదుగో ఈ అబ్బాయి దేవుళ్లా వచ్చి, రక్తదానం చేసాడు పుణ్యాత్ముడు" అంది పద్మావతమ్మ.

కిరీటి నీరసంగా లేచి కూర్చుని చేతులు జోడిం చాడు వినయంగా

అతని భుజం తడ్తూ "వెరీ గుడ్–నీ రుణం




వుంచుకోం అబ్బాయి. నాదీ బి పాజిటివ్ గ్రూప్ రక్తమే. సమయానికి నేనుంటే నీ అవసరం వచ్చే దికాదు–పాపం నిన్ను యిబ్బంది పెట్టాం" అని భార్యవైపు తిరిగి "ఇతనికేమయినా యిచ్చారా?" అన్నాడు.

"ఇప్పుడే ఓ గ్లాసు పళ్ల రసం యిచ్చారు"

"అది కాదు–డబ్బు ఏమయినా...." అంటూ పర్సు తీసాడు.

"వద్దండీ–నేను డబ్బు కోసం రక్తం యివ్వలే దండీ. నా చిన్నప్పుడు సమయానికి రక్తం దొరక్క మా అమ్మ చచ్చిపోయింది. అప్పుడే మా అమ్మ

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక
తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)
రాజాలక్ష్మీ ఫౌండేషన్ (మద్రాసు)
సంయుక్తంగా నిర్వహించిన
1997 కథల పోటీలో
సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ



# గడ్డం గురించి...

గడ్డం ఉంచేసుకోవడం అనగా పెంచేసుకోవడం అన్నది అన్ని కాలాల్లోనూ చెల్లుబడిగా వస్తున్నదే. భారతదేశంలో బుద్ధి జీవులైన వారు లేక పెద్దలం అనుకొనేవారు గడ్డాలు ఉం(పెం) చేసుకుంటున్నారు. అయితే ప్రతి యుగంలోనూ ఋషులు మట్టుకు వందశాతం గడ్డాలు ఉంచేసుకున్నా, సామాన్యజనంలో- 30 శాతం దాకా గడ్డాలు పెంచేసుకోవడం జరుగుతోంది.

గడ్డం తీ(గీ)సుకోవడం అనేది ఎవ్వరు ఎక్కడ ప్రారంభమయిందో ఖచ్చితంగా చెప్పడం కష్టమే మరి. కానీ పురాతత్వవేత్తలు, చరిత్రకారుల కథనం ప్రకారం సుమారు ఐదువేల సంవత్సరాలకు పూర్వం నుండే గెడ్డాలు తీ(గీ)సుకోవడం ప్రారంభమయిపోయింది.

ఒక మామూలు మగాడు ప్రతిరోజు తన గెడ్డంలోని సుమారు 25,000 వెంట్రుకల్ని గీసుకోవాల్సి వస్తుందిట. ప్రతి వెంట్రుక ప్రతి ఇరవైనాలుగు గంటల్లో ఒక ఇంచులోని నూరవభాగం పెరిగిపోతోంది. ఈ విధంగా ప్రతిదినం 250 ఇంచుల పొడవైన వెంట్రుకల్ని గీసుకోవాల్సి వస్తుంది. అందువల్ల జీవితంలోని సరాసరి 150 దినాలు గడ్డం గీసుకోవడానికే ఖర్చయిపోతోంది.

మన దేశంలో ప్రతి ఏడు 125 కోట్ల బ్లేడ్ల ఉత్పత్తి జరుగుతున్నట్లు ఒక అంచనాలో తేలింది. అయితే జనసంఖ్యను దృష్టిలో ఉంచుకుని లెక్కిస్తే మట్టుకు వ్యక్తికి నెలకు రెండేరెండు బ్లేడ్లు మాత్రమే వస్తాయట. కనుక కొందరు బద్ధకం వల్లనో పెద్దలు అనుకొనో గడ్డాలు పెంచేసుకుని గడ్డాలు గీసుకునే వారికి పరోక్షంగా సహాయం చేస్తున్నరన్నమాట!

అయితే మగాడి మూతిమీద మీసానికున్నంత దర్జా దర్పం మూతికింద నున్న గడ్డానికి లేదు గనుక యింతటితో ఈ గడ్డాల విషయం గట్టున వదిలేద్దామా?

వాసాల

మీద ప్రమాణం తీసుకున్నాను-నాకు తెలిసి ఎవరికి నా రక్తం అవసరపడినా దానం చేస్తానని. ఈ పుణ్యాన్ని నాకు మిగల్చండి"

"బాగా చెప్పావు బాబూ-నిస్వార్థ రక్తదానం చాలా గొప్పది. అసలు రక్తదానం వలవ నష్టం లేదు సరికదా-పైగా మంచిది కూడా. దేవుడు నీకు దీర్ఘాయుష్షునిస్తాడు"

"నమస్కారమండి. ప్రక్క రూంలో ఈ రోజు డిశ్చార్జ్ అయిన పేషెంటు నా స్నేహితుడు. అతని కోసం వస్తే మీ అబ్బాయి విషయం తెలిసింది. వస్తానండి. మళ్లీ సాయంత్రం వస్తాను అవసరమయితే రాత్రి యిక్కడే వుంటాను"

◐ ◐ ◐

ఇంక భయం లేదన్న వార్తతో బాటు, కొడుకుని ఆపరేషన్ థియేటర్నుంచి రూంలోకి తెచ్చుకుని, ఆందోళన దూరం కాగా ఆనందాన్ని పోగు చేసుకుంటూ ధైర్యంగా కబుర్లు చెప్పకుంటుండగా-

తలుపు తెరుచుకుంది.

నర్సు! ఆమె ముఖంలో ఆందోళన.

"సార్-ఇందాక మీ అబ్బాయికి రక్తం యిచ్చిన కుర్రాడు మిమ్మల్ని చూడాలంటున్నాడు"

"అదేవిటీ అతనింకా యిక్కడే వున్నాడా? డబ్బిలిస్తే వద్దన్నాడూ-మళ్లీ యివ్వడేవిటీ?!"

"మీకు తెలియదా?!"

"ఏవిటేసి?"

"బజారంతా మూసేసినా నర్సింగ్‌హోం తెరిచి వుందని అల్లరి మూకలు రాళ్లు విసిరారు. సరిగ్గా అదే సమయంలో ఈ కుర్రాడు బయటకు వెళ్లాడు. రాళ్ల దెబ్బలు తగిలి అతనికి బలమైన గాయాలయ్యాయి. బాగా రక్తం పోయింది. బి పాజిటివ్ రక్తం కావాలి. అతన్ని ఎలాగయినా బ్రతికించాలని మా డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు. ఇంకా కొంచెం స్పృహ వుంది. ఆ కుర్రాడు మిమ్మల్నొకసారి చూడాలంటున్నాడు. వెంటనే రండి" అంటూ బెయటకు పరుగెత్తింది,

ఎవ్వరిలోనూ కదలిక లేదు.

స్థాణువయిపోయిన భీమశంకరం నెమ్మదిగా తేరుకుని, లేచి నిలబడ్డాడు. చటుక్కున చెయ్యి పట్టుకుంది పద్మావతమ్మ. లేచి భర్తతో గుమ్మం దాకా వచ్చి "మీది బి గ్రూపే అన్నారుగా. కొంప దీసి రక్తం అడుగుతాడేమో- ఇస్తారా. ఏవిటీ-నా మీదొట్టే" అంది రహస్యంగా భయం భయంగా భర్తకు చేరువై. "నాకా మాత్రం తెలీదూ-కావాలంటే ఓ అయిదొందలు పడేస్తాముగానీ..." అంటూ ధైర్యం కలిగిస్తూ నవ్వి ఆమె వీపు తట్టి "అబ్బాయిని చూస్తుండు-ఇప్పడే వస్తా" అంటూ బయటకు నడిచాడు.

తల అంతా కట్లతో స్ట్రెచర్ మీద శవంలా పడుకుని వున్నాడు కిరీటి. కాళ్లకు పది కిలో రాళ్లు కట్టుకున్నట్లు బరువుగా ఈడ్చుతున్నట్లు పడ్డాయి భీమశంకరం అడుగులు అటువైపు

నెమ్మదిగా తెరచుకున్నాయి కిరీటి కళ్లు

లోపల బితుకు బితుకుమంటున్నా బాధని నటించడానికి చాలా కష్టపడుతున్నాడు భీమశంకరం. రక్తం గురించి ఎత్తగానే తన వల్ల కాదని చెప్పడానికి స్తుతిమెత్తని పదాల కోసం, భావ ప్రకటనల కోసం అతి వేగంగా వెతుక్కుంటున్నాడాయన.

తనకు దగ్గరగా రమ్మన్నట్లుగా తల ఆడించాడు కిరీటి.

భయం భయంగా దగ్గరకు వెళ్లాడు భీమశంకరం.

రెండుసార్లు పెదవులు విప్పి, ఏదో మాట్లాడ్డానికి ప్రయత్నించి, విఫలుడై బాధగా మూలిగాడు కిరీటి.

భీమశంకరం గుండెలు పిచపిచమంటున్నాయి.

అతి కష్టం మీద పెదవులు విప్పాడు కిరీటి. "సారీ-నేను... సాయంత్రం... రాలేను..." అతని పెదవులు మూతపడ్డాయి. చూపు ఆసుపత్రి స్టాఫ్ వైపు మళ్లింది. స్ట్రెచర్ ఐ.సి. యూనిట్‌లోకి వెళ్లింది.

బలమయిన ఆయుధం ఏదో గుండెల్లో గుచ్చుకున్నట్లుగా వుంది భీమశంకరానికి

ఐ.సి. యూనిట్ తలుపులు మూసుకుంటున్న సందర్భంలో చటుక్కున కిరీటి వైపు చూశాడు భీమశంకరం. కిరీటి తనని చూసి నవ్వుతున్నట్లుగా వుంది. తన వైపు జోడించి వున్న అతని చేతుల్లో ఏదో బయమయిన ఆయుధం తన వైపే గురి పెట్టబడి వున్నట్లుగా వుంది. అందరూ తనని ఛీ కొడుతున్నట్లుగా వుంది.

ఇంతలో-

సెడెటివ్స్ ప్రభావం నుంచి ఇంకా బయటకు రాక, మగతగా పడుకుని వున్న కొడుకు, ఈ ఆపరేషన్ ప్రభావం ఎంతవరకు కొడుకు బంగారు భవిష్యత్తు జీవనానికి వుపయోగపడుతుందోనని బెంగగా చూస్తున్న భార్య- కళ్ల ముందు మెదిలారు.

ఒక్కసారి తల విదిలించుకున్నాడు భీమశంకరం

"ఛ-ఐ షుడ్ నాట్ బి సెన్సెటివ్-ఇలాంటి బికారీలను నేను కేర్ చెయ్యక్కర్లేదు" అనుకున్నాడూ-ఎంతో బలం వచ్చినట్లయింది.

రూము వైపు అడుగులు, బలంగా, వేగంగా పడ్డాయి.

అతన్లో పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డ రిలీఫ్ వుంది.